క్లుప్తంగా

గెలిపిస్తే... రెట్టింపు సంక్షేమం



వల్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రచార పర్వం

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించి.. తద్వారా ప్రజా నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే రెట్టింపు సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పంచాది శ్రీరాములనాయుడు అన్నారు. మండలంలోని వల్లూరు, బొడ్డపేట, తరిమి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటె య్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాసరావు, సువ్వాడ రమేష్, పైడి అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

– నెల్లిమర్ల రూరల్

పేదల ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి..



కొవ్వాడలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయికులు కోట్ల రఘు, తదితరులు

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలబడ్డారని, అటువంటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయికుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు అన్నారు. మండలంలోని కొవ్వాడలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాది మంది మహిళలు, యువత డ్యాన్సులు వేస్తూ కేరింతలు కొడుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ సంక్షేమం అందిందని చెప్పారు. రాష్ట్రంలో 134 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. రెండు రోజుల్లో జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గుంపాం ఎంపీటీసీ సభ్యురాలు చందక వరలక్ష్మి, మాజీ సర్పంచ్ కోట్ల పరిసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

– పూసపాటిరేగ

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం..



తోటపాలెంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అనేక కార్యక్రమాలు చేపట్టారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. 32వ డివిజన్ తోటపాలెం ప్రాంతంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కోలగట్లను గెలిపిస్తే నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలకు ఎంతో మేలు జరిగిందని, ప్రస్తుతం వారంతా పార్టీకి మద్దతు తెలియజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కారఒపరేటర్ భోగాపురపు లక్ష్మి, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

– విజయనగరం

ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం..



సతివాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రదీప్, సిరిసహస్ర దంపతులు

మండలంలోని సతివాడలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తనయుడు ప్రదీప్, సిరిసహస్ర దంపతులు శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుమారు వెయ్యి మందితో ర్యాలీ నిర్వహించి, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– నెల్లిమర్ల రూరల్

పదవులే వారికి పరమావధి..



విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

- 2014–19 హయాంలో నగర అభివృద్ధి పట్టని టీడీపీ నాయకులు
- పదవుల కోసం కార్పొరేషన్ హోదాను తాకట్టుపెట్టిన వైనం
- స్మార్ట్ సిటీ హామీ గాలికి.
- తాగునీటి సరఫరా, రోడ్ల విస్తరణ పనుల్లో ఘోరంగా విఫలం
- గడిచిన ఐదేళ్లలో ప్రధాన సమస్యలను పరిష్కరించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

విజయనగరం: విజయనగరం ప్రజలు మంచి వారు.. ఇక్కడి ప్రజలకు అన్ని విధాలా మేలు చేస్తా.. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు విజయనగరం పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా. రాష్ట్రం మొత్తం చారిత్రక నగరం వైపు తలెత్తుకుని చూసేలా చేస్తా.. మురుగులో మగ్గిపోతున్న ప్రజలకు మంచి జీవితాన్ని ఇస్తా.. ఇదీ 2014 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయనగరం పర్యటనలో ఇచ్చిన హామీలు.. అయితే అప్పటి ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీడీపీ పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఆ సమయంలో జిల్లాకు చెందిన పూసపాటి అశోక్‌గజపతిరాజు కేంద్రమంత్రిగా పదవులు అనుభవించినా, విజయనగరం ప్రజల సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పట్లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న విజయనగరానికి కార్పొరేషన్ హోదా కల్పించగా... ఎక్కడ వారి పదవులు కోల్పోతామన్న భయంతో ఆ ఉత్తర్వులను ఐదేళ్ల పాటు అభియన్స్‌లో ఉంచి నగర అభివృద్ధిని తుంగలోకి తొక్కారు.

అభివృద్ధిని అడ్డుకుని..

2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు తమ పదవులు కాపాడుకునేందుకు ఇచ్చిన ప్రాధాన్యత నగర అభివృద్ధికి ఇవ్వలేదు. ఆ ఎన్నికల అనంతరం సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న విజయనగరానికి కార్పొరేషన్ హోదా కల్పించారు. దీంతో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ప్రజలు ఎంతో ఆశపడ్డారు. అయితే అప్పట్లో ఉన్న టీడీపీ పాలకవర్గం ఆ ఉత్తర్వులు అమల్లోకి వస్తే (మళ్లీ ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది కాబట్టి) తమ పదవులు కోల్పోవాల్సి వస్తుందన్న భయంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెచ్చి ఆ ఉత్తర్వులను అభియన్స్‌లో పెట్టించటం గమనార్హం. దీంతో 2014 – 19 వరకు విజయనగరం సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగానే కొనసాగడంతో అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. అనంతరం 2019 ఎన్నికల్లో గెలుపొందిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెను వెంటనే అభియన్స్ ఉత్తర్వులను రద్దు చేసి కార్పొరేషన్ హోదాగా ప్రకటించింది. గడిచిన ఐదేళ్లలో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు సాగుతోంది.

ఆర్భాటాలకే పరిమితమైన రోడ్ల విస్తరణ

2014–19 మధ్య కాలంలో విజయనగరంలో చేపట్టిన రోడ్ల విస్తరణ కేవలం ఆర్భాటాలకే పరిమితమైంది. నగరంలోని 15 మార్గాల్లో విస్తరణ పనులు చేపడుతున్నట్లు ప్రకటించిన అప్పటి పాలకులు కనీసం ఆ మార్గాల్లో ఉన్న భవన యజమానులను ఒప్పించి పనులు చేపట్టడంలో విఫలమయ్యారు. దీంతో అసంపూర్తిగా తవ్వి వదిలేసిన భవనాలు, రోడ్లలో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు నరకయాతన అనుభవించారు. దీంతో టీడీపీ పాలకుల పట్ల ప్రజల్లో తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైంది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆయా మార్గాల్లో పనులు పూర్తి చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

గాల్లో కలిసిపోయిన స్మార్ట్ సిటీ హామీ..

రాష్ట్ర వ్యాప్తంగా పేరొందిన పట్టణాల నుంచి పెద్ద నగరాలను సైతం స్మార్ట్ సిటీగా తయారు చేయాలనే భావనతో 2014లో స్మార్ట్ వార్డుల పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. అప్పట్లో ఆయా ప్రాంతాలను, పట్టణాలను స్మార్ట్‌గా తీర్చిదిద్దేందుకు దత్తత విధానాన్ని తెరపైకి తీసుకురాగా.. ఏ ఒక్క శ్రీమంతుడు ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవు. దీంతో కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో మొత్తం వార్డుల్లో 20 శాతం వార్డులను 2016 మార్చి నెలాఖరులోగా స్మార్ట్‌గా తీర్చిదిద్దాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పలు నిబంధనలను ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇలా దశల వారీగా స్మార్ట్ వార్డులను తీర్చిదిద్దుతూ పట్టణ ప్రాంతాలను స్మార్ట్ సిటీలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, యంత్రాంగం గొప్పలు చెప్పుకున్నారు. ఇందులో భాగంగానే విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో అప్పటి మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్ ప్రాతినిథ్యం వహిస్తున్న 9వ వార్డుతో పాటు 3, 5, 13, 15, 22 , 24, 32 వార్డులను ఎంపిక చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ వార్డు ప్రజలకు సమస్యలు తీరినట్లేనని అందరూ భావించారు. అయితే విజయనగరం మున్సిపాలిటీలోని ఎంపిక చేసిన ఏ ఒక్క వార్డులో కూడా ఈ పథకం అమలుకు నోచుకోలేదు. కనీస అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో పలు వార్డుల్లో గతంలో కన్నా పరిస్థితులు మరింత దయనీయంగా మారాయి.

కోలగట్లకే మా మద్దతు..



కోట జంక్షన్ నుంచి ర్యాలీగా వస్తున్న నాయీ బ్రాహ్మణులు

- జిల్లా నాయీబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు రామేశ్వరపు రామారావు
- వైఎస్సార్‌సీపీకి మద్దతుగా విజయనగరంలో ప్రచారం

విజయనగరం: నిరంతర ప్రజాసేవకుడు, అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని నాయీ బ్రాహ్మణుల జిల్లా సంఘం ప్రకటించింది. ఈ మేరకు కోట జంక్షన్ నుంచి కోలగట్ల నివాసం వరకు నాయీ బ్రాహ్మణులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. సన్నాయి, మంగళ వాయిద్యాలతో సంప్రదాయపద్ధంగా చేపట్టిన ర్యాలీని కోలగట్ల తమ్మన్న శెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామేశ్వరపు రామారావు మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న కోలగట్ల వీరభద్రస్వామికి తమ మద్దతుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాయన్నారు. అవినీతి, లంచగొండితనం లేకుండా పూర్తి పారదర్శకంగా పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఇతోధికంగా సహాయం అందించిందన్నారు. ఇవన్నీ ఈ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలుగా నిలవనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కురువాడ సూరిబాబు, ఉప్పాడి సత్యనారాయణ, కాదులూరి సూరిబాబు, బందారు శ్రీనివాసరావు, ఎల్.మణి, తోటపల్లి రమణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో నిరంకుశ ధోరణి

విజయనగరం: టీడీపీలో నిరంకుశ ధోరణి, నియంతృత్వ పోకడలకు విసిగి వేసారి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ గార సత్యనారాయణ ప్రకటించారు. ఈ మేరకు గాజులరేగలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, తొలినుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ అశోక గజపతిరాజు నేతృత్వంలో కౌన్సిలర్‌గా గెలిచి వార్డు ప్రజలకు సేవలు అందించానన్నారు. ఆ తర్వాత కాలంలో పార్టీలో వచ్చిన మార్పులను వ్యతిరేకిస్తూ, అప్పటికే నగరాభివృద్ధికి కృషి చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి సేవాదృక్పథానికి ఆకర్షితుడినై వైఎస్సార్‌సీపీలో చేరానని చెప్పారు. ఆ సమయంలోనే కోలగట్ల వీరభద్రస్వామి మంజూరు చేయించిన 26 లక్షల రూపాయలు నిధులతో డివిజన్‌లో కొన్ని అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఆ తర్వాత కాలంలో టీడీపీలో చేరినప్పటికీ, పెద్దల ఒంటెద్దు పోకడలు సహించలేకపోయానన్నారు. అశోక్ బంగ్లాలో కొంతమందికే న్యాయం జరుగుతుందన్నారు. అక్కడి నాయకుల వ్యవహారం శైలి నచ్చక టీడీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్ గార సత్యనారాయణ

బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

- ఎండోమెంట్ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఎండోమెంట్ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్

విజయనగరం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బ్రాహ్మణులు, పురోహితుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలుచేశారని రాష్ట్ర ప్రభుత్వ ఎండోమెంట్ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక గాయత్రీ బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనంలో జిల్లా నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని, తదనంతరం ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. బ్రాహ్మణుల అవసరాన్ని, ఆవశ్యకతను గుర్తించి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వారి అభ్యున్నతికి చర్యలు చేపట్టారని వివరించారు. ఎన్నో దేవాలయాలను పునరుద్ధరించి, ధూప దీప నైవేద్యాలు లేని ఆలయాలకు సైతం సాయమందించారన్నారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు టీవీ.శ్రీనివాస్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు కామేశ్వరి, రాజేష్ శర్మ, సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్, కోశాధికారి కూరెళ్ల సరోజిని, యామజాల ప్రభు, చంద్రశేఖర్ శాస్త్రి, ధవళ సర్వేశ్వరరావు, సరిపల్లి శ్రీనివాస్, వేల్పూరి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే బీసీల మద్దతు

- జిల్లా బీసీ సంఘం ప్రతినిధి నడిపేన శ్రీనివాసరావు



నడిపేన శ్రీనివాసరావు

విజయనగరం: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి బీసీలంతా కృషి చేస్తారని బీసీ సంఘ జిల్లా ప్రతినిధి నడిపేన శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీసీ సంఘ జాతీయ నాయకుడు ఆర్. కృష్ణయ్య, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూదనరావుపై టీడీపీ, జనసేనకు చెందిన దుండగులు రాళ్లతో దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి చర్యలను వ్యతిరేకించే 2019లో బీసీలంతా వైఎస్సార్‌సీపీ వెంట నడిచారన్నారు. ఈ సారి కూడా వైఎస్సార్‌సీపీకే బీసీల మద్దతుంటుందని స్పష్టం చేశారు. విజయనగరం నియోజకవర్గంలో అధిక శాతం బీసీలు కోలగట్ల వీరభద్రస్వామి వెంటే ఉన్నారని, సుమారు 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



సారిపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టార్ అధికారి విజయ్‌కుమార్

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లి ఉన్నత పాఠశాలలో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సెక్టార్ అధికారి ఈపు విజయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. 66, 67, 68 పోలింగ్ స్టేషన్లను పరిశీలించి సంబంధిత బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి



పూజలందుకుంటున్న కనక మహాలక్ష్మి

విజయనగరం టౌన్: సిటీ బస్టాండ్ వద్దనున్న కనక మహాలక్ష్మి అమ్మవారిని వైశాఖమాసం అక్షయ తృతీయను పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకుడు వెలువలపల్లి గాయత్రీశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గణపతి పూజ, మండపారాధన చేసి అమ్మవారికి ప్రీతికరమైన కలువ పువ్వులతో హోమం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అవగాహన సదస్సులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సీతారామునిపేట, సారిపల్లి, అలుగోలు, గుషిణి, తదితర గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించి, అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే ఐసీడీఎస్, పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నారాయణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అంతిమ విజయం పేదలదే..

- ఎన్ని పార్టీలుకలిసి వచ్చిన జగనన్న విజయాన్ని ఆపలేరు
- ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



సభకు హాజరైన ప్రజలు

భోగాపురం: ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందార్ల మధ్య జరుగుతున్నాయని.. ఈ యుద్ధంలో అంతిమ విజయం పేదలదేనని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కరరెడ్డి అధ్వర్యంలో మండలంలోని సవరవిల్లిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు సభలో వారు మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో జనరంజక పాలన సాగిందని.. మళ్లీ అలాంటి పాలనే కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి.. అర్హులందరికీ అందించామన్నారు. ఈ ప్రాంతంలో తలపెట్టిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన సాగనున్న నేపథ్యంలో తద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. జనసేన అభ్యర్థి లోకం మాధవి, ఆమె భర్త ప్రసాద్ 20 సంవత్సరాల కిందట ఈ ప్రాంతానికి వలస వచ్చి రైతులను మభ్యపెట్టి వారి దగ్గరనుంచి తక్కువ ధరకే వందల ఎకరాల భూములను కాజేశారని ఆరోపించారు. అలాంటి వారికి రానున్న ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జన సునామికి కుట్రల కూటమి కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, పడాల భానుప్రకాష్, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, బైరెడ్డి ప్రభాకరెడ్డి, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, పట్నా తాతయ్యలు, పూసర్ల వెంకటరమణ, ఇమ్మంది కూర్మరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి ..



నడిపల్లి ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తదితరులు

పూసపాటిరేగ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నడిపల్లోల్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ముఖద్వారం నుంచి మహిళలు, వృద్ధులు, యువత అడుగుఅడుగునా వారికి పూలమాలలు వేస్తూ, హారతులిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్లలో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చారని తెలిపారు. విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. మోసాలు, అబద్ధాలు, దగాకోరు చంద్రబాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీయేనని స్పష్టం చేశారు. జనబలం ఉన్న జగనన్నను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో అన్ని పార్టీలూ కూటమిగా జతకట్టాయని , అయినా ప్రజలు విశ్వసించడం లేదని చెప్పారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ జగన్ హన్‌రెడ్డిని సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, వల్లంశెట్టి వెంకటప్పారావు, బొల్లు రమేష్, బావిశెట్టి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం..



గొడిపాలెంలో బడ్డుకొండ అప్పలనాయుడుకు హారతులిస్తున్న మహిళలు

డెంకాడ: వైఎస్సార్‌సీపీ సర్కారు ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని డి.తాళ్లవలస, గొడిపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో అమ్మఒడి పథకం అమలు చేసినట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామస్థాయిలోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించారని కొనియాడారు. జగనన్న కాలనీల ద్వారా పేదలకు పక్కా గృహాలు నిర్మించారని.. ఆర్‌బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు అందజేసినట్లు తెలిపారు. ఇంతటి సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్‌లు తోరోతు త్రిమూర్తులు, కలిశెట్టి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జొన్నగుడ్డిలో జన నీరాజనం..

- కోలగట్ల ప్రచారానికి స్పందన



జొన్నగుడ్డి ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: నగరంలోని 27వ డివిజన్ జొన్నగుడ్డి ప్రాంతంలో విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభివృద్ధి ప్రదాతకు స్వాగతమంటూ పుష్ప వర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి విజయ తిలకాలు దిద్దారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ.. తనను మరోసారి గెలిపించినట్లయితే జిల్లా కేంద్రాన్ని సమస్యల్లేని నగరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కోలగట్ల కుమార్తె డాక్టర్ సంధ్య మాట్లాడుతూ, నగరాన్ని అభివృద్ధి చేస్తూ కార్పొరేషన్ స్థాయికి తీసుకెళ్లిన ఘనత డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఓ వైపు జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమపాలన సాగుతుంటే.. నగరంలో కోలగట్ల నేతృత్వంలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతోందని చెప్పారు. ఆరుచోట్ల ఫుడ్‌బ్యాంకులు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చారని కొనియాడారు. కార్పొరేటర్ దుప్పాడ సునీత మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన తమ డివిజన్ కోలగట్ల ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా పయనించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారునాయుడు, మాజీ కౌన్సిలర్ యర్రంశెట్టి సునీత, వాలి, తదితరులు పాల్గొన్నారు.